నేడు బూర్గుల ప్రతిభా పురస్కారం ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, మార్చి 12 : శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో హైదరాబాద్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, రాజనీతిజ్ఞుడు బూర్గుల రామకృష్ణారావు జయంతిని పురస్కరించుకుని శాసన మండలి సభ్యులు ఆచార్య కోదండరామ్‌కు బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారాన్ని గురువారం సాయంత్రం భాషా నిలయం ప్రాంగణంలోని ఆడిటోరియంలో ప్రదానం చేయనున్నట్లు గౌరవ కార్యదర్శి ఉడయవర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు యూనివర్సిటీ వీసీ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, భాషా నిలయం అధ్యక్షులు డాక్టర్ కేవీ రమణాచారి, ఉపాధ్యక్షుడు కె. చంద్ర ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల సత్యనారాయణ

మన్సూరాబాద్, మార్చి 12: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్బీనగర్ జోన్ 'నమస్తే తెలంగాణ' ఇన్‌చార్జి మేకల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మోహన్‌నగర్‌కు చెందిన మేకల సత్యనారాయణ గత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, జిల్లా సంయుక్త కార్యదర్శిగా, జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల సత్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. తనకు జిల్లా బాధ్యుడిగా అవకాశం కల్పించిన పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గం సహకారంతో జిల్లా నూతన కార్యవర్గంతో కలిసి సమష్టిగా పనిచేస్తానన్నారు. నూతన అధ్యక్షుడు సలీం బాషా, జిల్లా బాధ్యులను కలుపుకుని ముందుకు సాగుతానన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

- రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి
- మీర్‌ఖాన్‌పేటలో ఉపాధి పనుల పరిశీలన

మీర్‌ఖాన్‌పేట గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

కందుకూరు, మార్చి 12: జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం కందుకూరు మండల పరిషత్ కార్యాలయాన్ని జడ్పీ సీఈఓ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ సరితతో కలిసి మండలంలోని మీర్‌ఖాన్‌పేట గ్రామాన్ని సందర్శించి ఉపాది హామీ కూలీల పని ప్రదేశాల వద్ద పనులను పరిశీలించారు. ఎండల తీవ్రత కారణంగా ఉదయం వేళల్లోనే పనులు చేసుకోవాలని, పని ప్రదేశంలో తాగునీటితో పాటు ఇతర వసతులు కల్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం నర్సరీ వద్దకు వెళ్లి మొక్కల పెంపకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జర్మినేషన్ రాని బ్యాగుల్లో విత్తనాలు, నారు కానీ నాటాలన్నారు. వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ఏపీఓ రవీందర్ రెడ్డి, టీఏలు గోపాల్, రవికుమార్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్ పాల్గొన్నారు.

తైక్వాండో శిక్షకురాలు కవితకు డాక్టరేట్

గోల్నాక, మార్చి 12: అంబర్‌పేట శ్రీనివాసపురం కవితా తైక్వాండో అకాడమీ శిక్షకురాలు బి.కవిత మార్షల్ ఆర్ట్స్‌లో అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్ కైవసం చేసుకుంది. ఈ మేరకు మంగళవారం రాత్రి తమిళనాడు ఊటీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రము ఖ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ చైర్మన్ మాన్యువల్‌తో పాటు యూనివర్సిటీ ప్రతినిధులు గౌరవ డాక్టరేట్ పట్టాను కవితకు ప్రదానం చేశారు.

గత 25 ఏండ్లుగా అంబర్‌పేటలో తైక్వాండో అకాడమీ నిర్వహిస్తున్న కవిత.. దాదాపు 15 వేలకు పైగా విద్యార్థులకు తైక్వాండోలో శిక్షణ ఇవ్వగా వారు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తాచాటుతున్నారు. అదే కాకుండా మార్షల్ ఆర్ట్స్‌లో 8 గిన్నిస్ వరల్డ్ రికార్డులు, 20 హైరేజ్ ఆఫ్ బుక్ రికార్డ్స్ సాధించిన కవిత ప్రస్తుతం భారత బ్లాక్ బెల్ట్ 6వ లేడీ డాన్‌గా కొనసాగుతుండ టం విశేషం.

ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులా?

- సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణీఅంజన్

కోర్టుకు హాజరైన కార్పొరేటర్ ఆకుల శ్రీవాణీఅంజన్

ఆర్కేపురం, మార్చి 12: ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పిస్తున్నదని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణీఅంజన్ ఆరోపించారు. బుధవారం కోర్టుకు హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏ ఒక్క గ్యారెంటీనీ అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి నెలలో నాలుగు సార్లు కోర్టు చుట్టూ తిప్పిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో దరఖాస్తులు స్వీకరించడం తప్ప ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడతామని పేర్కొన్నారు.

చారిత్రక చిత్ర వైభవం పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, మార్చి12: యువకళావాహిని ఆధ్వర్యంలో బుధవారం రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో శ్రీవైట్ల కిశోర్‌కుమార్ (ఆచంట) రచించిన చారిత్రక చిత్ర వైభవం అంకితోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా ప్రముఖ సినీనటి ప్రభ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి చారిత్రక చిత్రవైభవం పుస్తకావిష్కరణ చేశా రు. అక్కినేని నాగేశ్వరావు నాటక కళాపరిష త్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు సభా అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. అలనాటి సినీనటులు ఎన్‌టీరామారావు, అక్కినేని నాగేశ్వరరావు గొప్ప చారిత్రాత్మక చిత్రాలు నిర్మించారని పేర్కొన్నారు. ఆ చిత్రాలు ఇప్పటికి మరిపోలేనివని,అలనాటి నటులను ఈ తరం సినీనటులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, సుబ్బరా యశర్మ, ఎస్‌వీ రామారావు, యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు యువత ఉద్యమించాలి

మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేశ్‌కుమార్ తదితరులు

మలక్‌పేట, మార్చి 12: మహనీయుల ఆశయ సాధనకు యువత ఉద్యమించాలని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్ అన్నారు. ఈనెల 14న నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం మూసారాంబాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల్లో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలను, స్కాలర్ షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలు, విద్యాసంస్థలకు సంబంధించిన భవనాల అద్దెలను వెంటనే చెల్లించాలని, విద్యారంగ సమస్య లన్నింటినీ పరిష్కరించి, బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఏ హైదరాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నిర్మలాసతీశ్ మహాజన్, ప్రధాన కార్యదర్శి ఉదయ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కో ఆర్డినేటర్ ఉదయ్, వైస్ కోఆర్డినేటర్ శివ, మీడియా ప్రతినిధి భాను, సభ్యులు కార్తిక్, సిద్ధు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

చంపాపేట, మార్చి 12: ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కర్మాన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ఈవో లావణ్య అన్నారు. ఇటీవల రెడ్డి బ్రదర్స్ అధినేత ప్రకాశ్‌రెడ్డి, డాక్టర్ కే. రవీందర్‌రాజు జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు, ఆలయ మాజీ ధర్మకర్త ఆనంద్‌కుమార్ సుమారు రూ. 3 లక్షల విరాళాలు అందజేశారు. ఈ నిధులతో చేయించిన ఆలయ ప్రధాన స్టీల్ గేట్‌ను బుధవారం దాతల సమక్షంలో ఈవో లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలకు ఆలయంలో వేదపండితులు ఆశీర్వచనాలు చేసి, శాలువాలతో సత్కరించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త బేర బాలకిషన్, నాయకులు కందికంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రా లేఅవుట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నగేశ్

ఆర్కే పురం, మార్చి 12: చిత్రా లే అవుట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పెండ్యాల నగేశ్ ఎన్నికయ్యారు. కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో పెండ్యాల నగేశ్ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా గణేశ్, కోశాధికారిగా మల్లికార్జున్ గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నగేశ్ మాట్లాడుతూ.. తనను గెలిపించిన కాలనీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన గెలుపుకు సహకరించిన కాలనీ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెండ్యాల నగేశ్ గతంలో రెండుసార్లు కాలనీ అధ్యక్షుడిగా గెలుపొందారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

ఆకట్టుకున్న 'చైతన్య రథం' నాటిక ప్రదర్శన

మల్లాపూర్, మార్చి 12 : రాష్ట్ర చలనచిత్ర టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ రవి అండ్ రవి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రచన నటన దర్శకత్వం వహించిన రక్త కన్నీరు నాగభూషణం బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల కృష్ణమోహన్ నిర్వహించిన చైతన్య రథం సందేశాత్మక నాటిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది.

ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్-1లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, సీఐ శ్రీనివాస్ తదితరులు

వనస్థలిపురం, మార్చి 12 : ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రి వచ్చునని బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్ రెడ్డినగర్ కాలనీ ఫేజ్-1 సంక్షేమ సంఘం భవనం, పోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం వనస్థలిపురం సీఐ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. కాలనీల్లో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రవినాయక్, పురుషోత్తమ రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, భిక్షపతి, నవీన్, రాములు, రవి, పెంటారెడ్డి పాల్గొన్నారు.

ఐఎస్ సదన్ డివిజన్‌లో ఇఫ్తార్ విందు

సైదాబాద్ మార్చి 12 : హిందూముస్లిం లంతా సోదర భావంతో మెలిగి మతసామరస్యాన్ని కాపాడాలని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాత్రి ఐఎస్ సదన్ డివిజన్‌లో ముసింలు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇఫ్తార్ విందులు, ప్రజల మధ్య ఐక్యతను పెంచడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫిరోజ్, ఘని, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ అందజేత

కాప్రా, మార్చి 12: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన కేఎల్ మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ గ్రంథాలయానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ విద్యార్థి నాయకుడు, ఉద్యమనేత స్టాలిన్ 100 సాహిత్య, పోటీపరీక్షల మెటీరియల్స్ బుధవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు అన్ని అంశాలపై పఠనం చేయాల్సి ఉంటుందని అన్నారు. చరిత్ర పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా వాస్తవిక విషయపరిజ్ఞానం పెరుగు తుందన్నారు.

వృద్ధులకు చేయూతనందించాలి

నిరి ఓల్డేజ్ హోమ్‌లో వృద్ధులకు దుస్తులను అందజేస్తున్న నిర్మలాగణేశ్

ఆర్కే పురం, మార్చి 12 : ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించి చేయూతనందించాలని ఆర్కే పురం డివిజన్ నాయకురాలు పున్న నిర్మలాగణేశ్ అన్నారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా పున్న నిర్మల అల్కాపురిలోని సిరి ఓల్డేజ్ హోమ్‌లో చీరలు, దోవతులు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అదేవిధంగా చిత్రా లేఅవుట్‌లోని అనాథ విద్యార్థి గృహంలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివ, మధుసూదన్ రావు, రవీంద్ర, సురేంద్రకుమార్, రమేశ్ నేత, జగన్నాథం, భూపాల్‌రెడ్డి, లింగస్వామిగౌడ్, మహేందర్,శ్రీశైలం, సాయికుమార్, రమేశ్, చంద్రమౌళి, సుమన్, ఎల్లన్న, కార్తిక్ గౌడ్, కిట్టు, నగేశ్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

21లోగా బీసీఏ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, నాలుగు,ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 21లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac. in లో చూసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్, బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ వన్ టైం చాన్స్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలతో పాటు బీఈడీ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

నేడు తైబజార్ వేలం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 12: మున్సిపల్ కార్యాలయంలో గురువారం తైబజార్ వేలం వేస్తున్నట్లు కమిషనర్ భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం మున్సిపల్ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తైబజార్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి

దిల్‌సుఖ్‌నగర్‌లో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకుడు మహేశ్ తదితరులు

కందుకూరులో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

మలక్‌పేట, మార్చి 12: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, యువతను మోసం చేసిందని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అక్కారి మహేశ్ అన్నారు. అధికారంలోకి వస్తే యువ వికాసం పేరుతో యువతకు రూ.5 లక్షల కార్డులను అందజేస్తామని, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, బాలికలకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి వాటిని అమలు చేయకుండా మోసగించారని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి తక్కువ నిధులను కేటాయించడాన్ని నిరసిస్తూ బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడ్జెట్‌లో విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విశ్వవిద్యాలయాలకు బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాండ్ కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే గురుకులాల్లో 80 మంది విద్యార్థులు చనిపోయారని ఆరోపించారు. గురుకులాల్లో విద్యార్థులకు సరైన భోజన వసతులు కల్పించడం లేదని, ఫలితంగా అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రం పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నగర కార్యదర్శులు గంగాధర్, విశ్వతేజ, విద్యార్థి నాయకులు చంటి, మున్నా, నరేశ్, శివ ప్రసాద్, అర్జున్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బోధనా సిబ్బందిని నియమించాలి

కందుకూరు : విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని టౌన్ ఏబీవీపీ కార్యదర్శి భానుప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి తూతు మంత్రంగా నిధులను కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడతామని హెచ్చరించారు. ఆయన వెంట విద్యార్థి నాయకులు నరసింహ, అమరేందర్ తదితరులున్నారు.

కొత్తగూడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కొత్తగూడ గ్రామంలో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు

కందుకూరు,మార్చి 12 : మండలంలోని కొత్తగూడ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో, ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులను నాయకులు బొక్క సంజీవ రెడ్డి, సొడపు శేఖర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో పాండురంగా రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఖదీర్, హనుమంతురెడ్డి, బొక్క దామోదర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శంకర్‌గౌడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ మూర్తి సేవలు శ్లాఘనీయం

వైఎస్సార్ మూర్తి సంస్మరణ సభలో పాల్గొన్న కార్పొరేటర్ శ్వేత తదితరులు

సైదాబాద్, మార్చి 12 : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ రత్న అవార్డు గ్రహీత వైఎస్సార్ మూర్తి సేవలు సమాజానికి మార్గదర్శకమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం రాత్రి ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్‌కాలనీ శ్రీవెంకటేశ్వర భక్త సమాజం ఆవరణలో వైఎస్సార్ మూర్తి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ మూర్తి చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మాట్లాడుతూ.. వైఎస్ఆర్ మూర్తి కవిగా, సమాజ సేవకుడిగా, కళాకారుడిగా అనేక సేవలందించి పేరు గడించారన్నారు. కవిగా తన ప్రతిభను నిరూపించుకున్నారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉజ్వల విశ్వనాథ్, సీనియర్ సిటిజన్ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సోమలింగం, శ్రీనివాస్ మాసాని, శేషగిరి రావు, ప్రసాదరావు, సుబ్రమణ్యశాస్త్రి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాలనీలో జిమ్ ప్రారంభం

ఎల్బీనగర్, మార్చి 12: ఆర్టీసీ కాలనీ కమ్యూనిటీ హాల్లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను కార్పొరేటర్ పవన్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసులు, యువత జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంటారెడ్డి, యా దగిరి, యోగేందర్‌రెడ్డి, రవీందర్, శంకర్, గోవర్ధన్, లక్ష్మయ్య, కిరణ్‌గౌడ్, మల్లేశ్ గౌడ్, రమేశ్ చారి, యూత్ సభ్యులు మనీ శ్‌గౌడ్, అమరేశ్వర్, సాయిచందు, ఆనంద్, భరత్, నాయకులు రాజేశ్‌కుమార్, సుందర్‌నారాయణ, మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

న్యూయార్క్ టీటీపీ రీజనల్ వైస్‌ప్రెసిడెంట్‌గా జయప్రకాశ్

సుల్తాన్ బజార్, మార్చి 11 : తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్(టీటీఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సారథ్యంలో 2025-2026కాలానికి న్యూ యార్క్ ప్రాంతీయ ఉపాధ్యక్షుడిగా నగరానికి చెందిన ప్రఖ్యాత మారథాన్ రన్నర్ జయప్రకాశ్ ఎంజపురిని నియమించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మల్లి పెద్ది నవీన్‌రెడ్డి వెల్లడించారు.

జయప్రకాశ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన మరాథాన్ రన్నర్‌గా, గత 16 సంవత్సరాలుగా వివిధ సేవా సంస్థల్లో తనవంతుగా సేవలందిస్తున్నారని అన్నారు. అలాగే..టీటీపీ కోశాధికారిగా సహోదర పెద్దిరెడ్డి, మ్యాట్రిమోనియల్ డెరైక్టర్‌గా ఉషా రెడ్డి మన్నెం, బోర్డు ఆఫ్ డెరైక్టర్‌గా రంజిత్ క్యాతం, లిట్రరీ అండ